వాస్తవ శాస్త్ర దర్శనము


సూర్య

చతుర్థ సంచిక


గురు


శుక్ర

- పళ్యావఝుల శ్రీరామకృష్ణ శర్మ

ఓమ్ శ్రీగణేశాయ నమ:

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

వాస్తవ శాస్త్రదర్శనము

వాస్తు - జ్యోతిషము - ధర్మశాస్త్రము **e - పత్రిక**

అందరకూ సహృదయనమస్సులు....

ఈ నెల 15 వ తేదీ నుండి "వాస్తవశాస్త్రదర్శనము" ద్వారా ఫేస్‌బుక్

(Face Book) పత్రిక

ప్రారంభము చేయుచున్నాను.

వాస్తు -జ్యోతిషము - ధర్మశాస్త్రమునకు సంబంధించిన యదార్థమైన,

ఋషిప్రోక్తమైన ఆధారముల ద్వారా వ్యాసములతో కూడిన కరపత్రము(పత్రిక) ద్వారా అందరకూ

తెలియచేయాలనే ఉద్దేశ్యముతో చేయుచున్న చిన్నప్రయత్నము.

1. ఇందులో అందరకూ అవకాశముకలదు.
2. పైన తెలిపిన 3 శాస్త్రములయందు ప్రావీణ్యముకలవారు మీమీ వ్యాసములు పంపవచ్చు ను.
3. మీరుపంపే వ్యాసములు ఋషులు తెలిపిన విషయాలు అయుండాలి.
4. స్తుతి – సుత్తిలేకుండా బల్ల గుద్దినట్టు వ్యాసములు ఉండాలి.
   (అవసరాన్నిబట్టి సవాల్ కూడా చేయవచ్చును.)
5. సుమారు 8 పేజీలుగా ఎ 4 పేపర్లు ఉండే విధముగా ప్రిపేర్ చేస్తున్నాము.
6. వ్యాసములు 2 పేజీలు మించరాదు.(ఒకవేళ పెరిగితే వచ్చేసంచికలో సశేషం వేయబడు తుంది.)
7. వ్యాసములు పంపేవారు అనుస్క్రిప్ట్ 7 వెర్షన్‌లో టైపు చేసి vvvk711@gmail.com పంపాలి.
8. మా సభ్యులు నిర్ణయించిన ఉత్తమవ్యాసానికి తగిన బహుమతి అందచేయబడును.
9. తుదినిర్ణయము మాకు మాత్రమే ఉంటుంది.
10. వ్యాసములపై ఉత్తర ప్రత్యుత్తరములకు తావుండదు.
11. వ్యాసములు పంపేవారు పూర్తి చిరునామా,సెల్,మెయిల్‌తో పూర్తి వివరములు పంప గలరు.
12. ఇంకనూ చేర్పులు,మార్పులు చేయుఅధికారములు మాకుమాత్రమే ఉంటాయి.

గమనిక: ప్రతీ శనివారము ఉదయం 6.00 లకు మీ ముందుకువస్తుంది.

వివరాలకు:

వాస్తు విద్యా విజ్ఞాన కేంద్రము,

తాడేపల్లిగూడెం. 9849252017 కు

సంప్రదించవచ్చును.

సంపాదకీయం ।

వాస్తవశాస్త్రదర్శనము e- పత్రిక ప్రారంభము చేసి మంచి విజయపరంపరముగా ముందుకుసాగు తోంది. ఇందులో భాగస్వాములైన అందరకూ పరమేశ్వరుడు శుభములు కలిగించునుగాక.

ప్రస్తుతము మనిషికి కావాల్సింది నిజము కావాలి. అట్టి నిజాలు ప్రజలకు తెలపాలంటే మంచి పండితులు కావాలి. మన దేశములో మంచి పాండిత్య ప్రకర్షకల పండితులు చాలామందే ఉన్నారు. కానీ వారి పాండిత్యము ఏ ఒక్కరికీ చేరడం లేదనే చెప్పాలి.

రాజులకాలం అంతరించింది, వారితోపాటు పండితపోషణ కరువయినది. పోషించే నాథుడు లేడు. ఎవరిపాండిత్యాన్ని వారు నిరూపించుకుని బ్రతుకుతున్నారే కానీ ప్రజలకు అవసరానుగుణముగామాత్రం బ్రతకడంలేదు.

ప్రస్తుతము ప్రభుత్వాలు కూడా పండితులను ఆదరించే స్థితిలో లేవు. ఎంతసేపూ రాజకీయ లబ్ధికోసమే ఆలోచించేవారే తప్ప దేశముపట్ల, దేశ సంస్కృతి పట్ల, శాస్త్రము పట్ల అవగాహన ఉన్నవాడు ఒక్కడూ లేడు. అందుకే మనల్ని మనమే పాడు చేసుకుంటున్నాము.

ఏ దేశమైనా అక్కడ ఉండే శాస్త్రీయ విలువలను రక్షించుకోవాలి, అందు పాండిత్యముకల వారిని ప్రోత్సహించాలి, బ్రతికించాలి. అప్పుడే ఆయా దేశాలు చరిత్రలో శాశ్వత చిరునామా లుగా మిగిలి, తరువాత తరానికి ఆదర్శపాత్రమవుతాయి.

రండి ఇప్పటికైనా రక్షిద్దాము... బావి తరాలకు మంచి మార్గాన్ని చూపిద్దాం.....

మీ - పళ్లావఝుల శ్రీరామకృష్ణ శర్మ

వాస్తు విద్యా విజ్ఞాన కేంద్రము

వచ్చే సంచికలో

రాజధాని శంకుస్థాపన

ముహూర్తముపై విశేష వివరణతో కూడిన ప్రత్యేక వ్యాసము

వాస్తులో ఉన్న అంశాలలు ప్రస్తుతము ఏ విధముగా ఉన్నాయి.

కొన్ని నక్షత్రాలలో వివాహము ఎందుకు నిషేధించారు

అవి జరుగుతాయా ?జరగవా ?

ఇలా ఎన్నో విశేషాలు

Psrkrishna
Tadepalligudem
9849252017

మూఢము వేరు – అస్తమయము వేరు

చాలామంది మూఢమును, అస్తమయము ను ఒకేగాటన కట్టేసి ఈ రెండిం టిని ఒక్కటి గానే చూపిస్తున్నారు. నిజానికి ఈ రెండు ఒకటి కాదు. విడివిడిగానే చూడాలి. అయితే మన పెద్దలు మొదటినుండి ఈ రెండూ ఒక్కటిగానే చూపడం వల్ల మనమూ ఒక్కటేఅనుకుంటు న్నాము.

నేనుకూడా మొదటి నుండీ ఇదే భావనతో ఉన్నవాడినే, ఇదే నిజమనుకుని నమ్మినవాడినే. కానీకాలక్రమంలో కొన్నివిషయాలను ఆలోచిం చగా బోధపడినది. అప్పడి నుండి నేను ఈ రెండింటి యందు సమన్వయముతో ఆలోచన చేస్తూవచ్చాను. అదే నేను మీకందించే ఈ చిన్నవిషయము.

సిద్దాంతభాగము, ఇదిగణితమునకు సంబంధించినది. అంటే పంచాంగ గణిత మన్నమాట. ఇందులో దేశముయొక్క వాతా వరణపరిస్థితులు తెలుసుకొను టకు కొన్నిగతు లను మనఋషులు ఏర్పాటుచేశారు. అందు లో సుమారు 20 రకములైన గతులను చెప్పారు. అందులో అస్తంగత్వము అనేది ఒక టి. ఇది కుజ,బుధ,గురు,శుక్ర,శని గ్రహము లకుమాత్రమే చెప్పబడినది. మిగిలిన చంద్ర, రాహు,కేతువులకు చెప్పబడలేదు.

ముందుగా అస్తంగత్వము అంటేఏమిటో చూద్దాం : సూర్యుడుతో 10^0 డిగ్రీలలోపు గ్రహ ముంటే దానిని అస్తంగత్వము అంటారు. (12^0,11^0,8^0,6^0 అనికూడా వ్యత్యాసములు కలవు). అస్తమయము అంటే కనపడకపోవుట అని అర్ధము. అంటే ఆకాశములో కుజాది 5 గ్రహములు మనకు కంటికి కనిపించవు. సూర్యుని కాంతిలో విలీనమవుతాయి.

ఈ గణితమువలన వర్షసూచనలు, ఇతర దేశవ్యవహారములకు సంబంధిం చిన గోచారఫలితములను తెలుసుకొనుటకు వీల వుతుంది. ఏ అక్షాంశము వద్ద సూర్యునితో గ్రహము అస్తంగతము ఏర్పడితే ఆయా అక్షాం శములవద్ద ఆ గ్రహ అస్తమయ ఫలితాలు జరుగును. మిగిలినచోట్ల లీలామాత్రముగా ఫలితాలుండును. కారకత్వాలనుబట్టి వాటిని బేరీజువేసుకోవచ్చును.

కొన్నిగ్రంధములను చూస్తే రవితో గ్రహ ములు ముందు వెనుకలలో ఉంటే వర్షములు పడును, ఇన్ని రోజులు పడకపోవచ్చునని చెప్పబడినవి.

ఈ మధ్యకాలములో మేము ఎం. ఏ జ్యోతిషము చేశామండి అని గొప్పలు చెప్పు కునేవారందరూ మొదటిసంవత్సరం పేపరు 2 లో ఉన్నాయి, అందులో స్పష్టముగాకలవు గమనించగలరు, ఒకసారిచూడగలరు.

మొత్తంమీద సూర్యునితో 10^0 దగ్గరలో ఉంటే గ్రహము అస్తమయము జరినట్టుగా తెలుసుకోవాలి. 10^0 దూరము పెరిగేకొద్దీ అస్తమయము పూర్తయి ఉదయము అవు తుంది. అంటే ఆకాశములో గ్రహముస్పష్ట ముగా కనపడుతుంది.

ఇదీ అస్తమయము గురించి చిన్నవివరణ.

ఇక మూఢము అనగా ఏమిటి? మూఢ మి అంటే గ్రహము అస్తమయము జరగడా నికి ముందు 15 నుండి 3 రోజులు, అస్తమిం చిన గ్రహం ఉదయించిన తరువాత 3 నుండి 15 రోజులు (ఇవి దేశబేధమునుబట్టి చెప్పిన రోజులు) బాల్య,వృద్దత్వములుగా చెప్పబడ్డా యి, ఈ బాల్య,వృద్దత్వముల కాలమునే మూఢమి అంటారు.(బాల్యము అంటే అస్త

మించినగ్రహం ఉదయించిన తరువాత, వృద్ధత్వము అంటే అస్తమించడానికి ముందు అని అర్ధము చేసుకోవాలి).

ఆయనకు వయస్సుదాటింది కదండీ, ఇదివరకటిలాఉండడంలేదండీ, పిల్లవాడు కదండీ వాడికేమి తెలుసండీఅనే మాటలు గుర్తుకు తెచ్చుకోండి.

మూఢమి అంటే అజ్ఞానము, దేనియందు స్పష్టత ఉండదు. ఆలోచన వేరుగా ఉంటుంది. మనముకూడా ఎవరైనా పనిఅప్పచెపితే దానినిచేయలేనప్పుడు బుర్ర సరిగా పనిచేయలేదు, జ్ఞాపకంలేదు లాంటిమాటలు ఈ కోవకు చెందినవే అలానే మూఢమిఅంటే. మన జీవితము వృద్దత్వమునకు చేరుకున్నప్పుడు కొంతజ్ఞాపక శక్తినికోల్పోతుంది. అదియే మూఢమి.

ఉదయించినప్పుడు అనగా బాల్యము అప్పుడుకూడా తెలిసీతెలియని వయస్సు, మన బుర్ర సరిగాపనిచేయదు. మనపెద్దలు మంచి చెడు చెపుతూఉంటారు. అంటే బాల్యము అజ్ఞానము, ఈ అజ్ఞానమే మూఢమి.

అస్తమయము అంటే కనపడకపోవడము, మూఢమి అంటే కనిపిస్తున్నా కూడా ఆలోచన పనిచేయకపోవడము. దీనిని బట్టి మూఢమి వేరు, అస్తమయము వేరు అని స్పష్టముగా తెలియుచున్నది.

ఈ అస్తమయ, మూఢమి కాలాన్ని గుర్తించుటలోనే మన పెద్దలు కొంతగందర గోళస్థితికి వచ్చి ఉంటారు. ఋషులుమాత్రము స్పష్టముగానే చెప్పినారు.

ఇక్కడే అసలు సమస్య, మూఢమిరోజుల్లో చేయకూడదని చెప్పిన(నిజంకాదు అది వేరేసంగతి అనుకోండి) విషయాలను అస్తమయ కాలంలో చేయరాదని చెప్తున్నారు.

కుజాది 5 గ్రహాలకు బాల్య,వృద్ధత్వములు ఏర్పడినప్పుడు, అస్తమించినప్పుడు వాతావరణములోను, దేశ (గోచారము) వ్యవహారములలోను మార్పులు,కొంత అనిశ్చితి ఏర్పడుతుంది, కొన్నిచోట్ల రాజుకు ప్రమాదమని చెపుతూ, ఈ బాల్యవృద్ధత్వములు గ్రహాలకు కలిగినప్పుడు రాజు యుద్ధమునకు వెళ్ళరాదని చెప్పబడినది. (ప్రస్తుతము ఎలక్షన్లుగా భావించాలి అనుకుంటున్నాను.) కేవలము గురుశుక్రులకే కాకుండామిగిలిన కుజ, బుధ, శని గ్రహాలకు కూడా బాల్య,వృద్ధత్వ, అస్తమయాలు ఉంటాయి. కానీ క్రమములో కేవలం గురుశుక్రగ్రహాలకే శుభకార్యములను అంటగట్టి, మిగిలిన గ్రహాలు శుభకార్యములను ఇవ్వవని, అందుకే గురుశుక్ర గ్రహాలు మూఢమిలో(వీళ్లదృష్టిలో అస్తమయమే మూఢమి కదా) వివాహాది శుభకార్యాలు చేయరాదని చెప్పేస్తున్నారు. ఎక్కడో సిద్ధాంతభాగములో చెప్పిన అస్తయము, బాల్యవృద్ధత్వ (మూఢమి)ములను వివాహాది కార్యాలకు ముడి పెట్టి చేసుకోరాదని మనపండితవరేణ్యులు చెప్పేస్తున్నారు.

ఇదే అందరూ పాటించేస్తున్నారు.

మూఢమికి – అస్తమయానికి తేడా తెలియాలంటే ఈ క్రిందన చూడండి.

ప్రస్తుతము మనకు గురుగ్రహము అస్తమయము, బాల్యవృద్ధత్వములు (మూఢమి) చూద్దాం.

2017 అక్టోబరు 26 రాత్రి 11.43 లకు రవి,గురుడు ఒకే డిగ్రీలో ఉన్నారు. తులలో $9^0.26'$ లలో ఉన్నారు, ఇది మధ్యసమయము. ముందు చెప్పుకున్నట్లుగా 10^0 ల లోపుదూరము ది 13.10.2017 రాత్రి 2.43 లకు ఏర్పడినది. (రవి కన్యలో $26^0.38'$ – గురుడు తులలో $6^0.38'$ లో ఉన్నారు.) 10^0 ల దూరము పూర్తయిన తేదీ 8.11.2017

సాయంత్రము 6.27 లకు ఏర్పడినది.

(రవి తులలో $22^0.13'$ – గురుడు తుల లో $12^0.13'$ లో ఉన్నారు.)

అంటే 26.10.2017 నుండి 8.11.2017 వరకు గురుడు అస్తమయ కాలము. ఈ తేదీలకు 15 రోజులు ముందు అనగా 11.10.2017 నుండి 26.10.2017 వరకు వృద్ధత్వము,

8.11.2017 నుండి ఉదయించిన కాలము 15 రోజులు తరువాత అనగా 8.11.2017 నుండి 23.11.2017 వరకు బాల్యము,

ఇంకా వివరముగా చూస్తే 11.10.2017 నుండి 26.10.2017 వరకు తిరిగి 8.11.2017 నుండి 23.11.2017 వరకు గురునకు వృద్ధత్వ,బాల్యత్వ ములు ఏర్పడును ఈ కాలమును మూఢమి అంటారు.

పాఠకులారా ఆలో.....చించండి, చదవండి. 4 కి చెప్పండి.

గమనిక :

ఈ విషయములో ఆలోచించేవారికన్నా విమర్శచేసే వాళ్లేఎక్కువ. ఆ విషయం నాకూ తెలుసు, మీకూతెలుసు. అయినా నేను చెప్పాలనుకునేది చెపుతాను.

ఫలశృతి :

ఈ మూఢమి, అస్తమయకాలములు అనేవి దేశగోచారము, వాతావరణ వివరములకే గాని, వ్యక్తిగత శుభకార్యాలకు చూడరాదు. దయచేసి ఈ కాలములో కూడా వివాహాది శుభకార్యములను ఆచరించవచ్చును.

శుభకార్యముల గురించి మరొక పోస్టు పెడతాను అంతవరకు సెలవు.

సర్వేజనా: ఆలోచనా భవతు.



కుజ దోషము లేదు

ప్రస్తుతకాలంలో కుజదోషముచూడవలసిన అవసరంలేదు. ఉందంటున్నారు గానీ యదార్థానికి అంగీకరించవలసిన అవసరం లేదు. ఎందుకనగా స్త్రీఅయితే రజస్వల అయిన తరువాత వివాహంచేస్తున్నారుగనుక. పురుషుడయితే వీర్యోత్పత్తి తరువాత వివాహం చేస్తున్నారు గనుక.

రజోదర్శనము, వీర్యోత్పత్తి అయినవారికి కుజదోషమువర్తించదు. అంటే సుమారు 14 సంవత్సరములు పై బడినవారికి కుజదోషము వర్తించదు. బాగా చిన్నతనంలో వివాహం అయితేనే ఈ సమస్య.

నిజంగా కుజదోషమే కనుక ఉంటే త్వరగా వివాహంఅయి త్వరగావైధవ్యం సంభవిస్తుంది. అంతే కానీ 30 తరువాత జరిగే వివాహాలకి కుజదోషము ఆపాదించరాదు.

"రజోదర్శనసమయే
కుజదోషో న విద్యతే"

అనిశాస్త్రం, రజస్వలఅయిన స్త్రీకి కుజ దోషములేదు.ప్రస్తుతం రజస్వలఅయిన తరువాత వివాహంచేస్తున్నారు కనుక కుజ దోషము గూర్చిఆలోచన చేయనక్కరలేదు. అసలు ఆవిషయమే గుర్తించనవసరము లేదు.



సోమవారం వివాహం చేయవచ్చు

Vemula Srihari Chodary
Tenali

పరమ ప్రామాణికమైన గ్రంథములు అన్నియూ సోమవారమునాడు వివాహం చేయవచ్చునని చాలాస్పష్టముగా తెలియపరచ డమైనది.

నేడు చాలామంది పండితులు సోమవారము చేయరాదని,చేసినచో 2 వ భార్య లేదా 2వ పెండ్లి అవుతుందని వితండవాదము చేయుచున్నారు. కాలామృతం వ్రాసిన కాళిదాసు జ్యోతిర్విదాభరణం కూడా వ్రాసాడు. రెండిటి తేడాను చూడండి.) అన్నిటిలోనూ సోమ, బుధ, గురు, శుక్రవారాలు ఉత్తమం గాను, శని, ఆదివారాలు సామాన్యంగానూ చెప్పారు.

అసలు విషయానికి వస్తే ఏ రోజు వివాహం చేసినా ముహూర్తం మంచిదై ఉండాలి కానీ 5 శాంత విలువ గల వారదోషాన్ని అంటగట్టి 95 శాతం విలువ గల ముహూర్తాన్ని పాడుచేయడం సమంజసము కాదు. మరియు బుధ,గురు,శుక్రవారములు వివాహములు జరిగిన వారికి ద్వితీయవివాహం జరిగిన దాఖలాలు చాలానేఉన్నాయి. ఇక చేయకూడదన్న ఆది,శనివారములు జరిగిన వివాహాలు శుభప్రదముగా ఉన్నాయి. కొందరి వాదనలో సోమవారంనాడు క్రొత్తబట్టలు ధరించ రాదని, అందుకోసమే పెళ్లిళ్లు చేయరాదని వితండవాదము చేయుచున్నారు.

కేవలం బట్టలకోసం వివాహాన్నిరద్దు చేయడం ఎంతవరకూ శాస్త్రబద్ధమో ఆలోచించండి.

గతకొన్ని సంవత్సరాలుగా సోమవారం వివాహాలు జరగడంలేదు కానీదంపతులు ఎందుకు విడిపోతున్నారు. బుధ,గురు,శుక్రవారాల్లో జరిగే ఎందరికో 2వ వివాహంజరిగిన సందర్భాలు అనేకం. కోర్టులోవిడాకుల కేసుల్లో అన్నీ బుధ,గురు,శుక్ర వారాల్లో జరిగిన వివాహాలే ఉన్నాయి.

మరివాటి సంగతేమిటిని అడిగితే ముహూర్త దోషమంటారు లేదా జాతకదోషం అంటారు. మరలాంటప్పుడు ముహూర్తము,జాతకము సరిగా చూడకుండా తప్పుగా ముహూర్త నిర్ణయం చేయడమేంటి. సోమవారం వివాహం చేయవచ్చు.

కాదనేవారు సభను ఏర్పాటుచేయవచ్చు.

వాస్తు వాస్తవాలు

e - పత్రిక Quiz

(నేటి కాలంలో వాస్తు పండితులకు తెలియని సత్యాలు)

విన్నపము : ఇవన్నీ వాస్తవాలే, అబద్ధం అని నిరూపిస్తే - ఒక దానికి 100రూ. బహుమతి.

1. ఈశాన్యం ఎంత పెరిగితే అంత మంచిది అను మాట తప్పు మినపగింజ ప్రమాణము మాత్రమే పెరగవలెను. (ప్రస్తుతము అంగుళము).
2. నైఋతి స్థలం ఇండ్ల నిర్మాణానికి పనికివస్తుంది.
3. ఇంటిని అనుకొని ఉన్న దక్షిణ, పడమర, నైఋతి దిశల వైపు ఉన్న స్థలాన్ని, ఇళ్ళను కలుపుకోవచ్చు, కొనవచ్చు.
4. ఏ నిర్మాణానికైనా చతురస్ర, దీర్ఘచతురస్ర స్థలములేకాక ఇతర ఆకార స్థలములు కూడా పనిచేస్తాయి.
5. గుళ్ళకైనా, ఇళ్ళకైనా ఒకటే వాస్తు కాదు. గుళ్ళకి చెప్పే నిర్మాణ విశేషాలకు ఆగమము అని పేరు. ఇళ్ళకి చేప్పే నిర్మాణ విశేషాలకు వాస్తు అని పేరు.
6. భూమిలో శల్యములు లాంటివి ఉంటే గృహనిర్మాణం చేయకూడదు.
7. ఉత్తరము, తూర్పు, ఈశాన్య స్థలములను మాత్రమే కలుపుకోవాలి, కొనుక్కోవాలి అను మాట సత్యము కాదు.
8. ఇంటికి దక్షిణ, పడమర దిశలలో కన్నా తూర్పు ఉత్తరములు ఎక్కువ ఖాళీ స్థలములు ఉండాలి అను మాట సత్యముకాదు.
9. ఇంటికి దక్షిణ, పడమర దిశలు తూర్పు, ఉత్తరముల కన్నా ఎక్కువ స్థలములు ఉండవచ్చు.
10. ఈశాన్య దిశయందు మాత్రమే నూతులు, నీళ్ళకుండీలు ఉండాలి. ఇతర దిశలయందు పనికిరావు అను మాట సత్యముకాదు. పడమర ఉత్తరము, తూర్పు(ఆగ్నేయ వాయువ్యం)దిశలలో ఉన్న దోషముకాదు.
11. పడమర దిశయందు నూతులు, నీళ్ళకుండీలు నిర్మించుకోవచ్చు.
12. నైఋతి దిశయందు ఓవర్‌హెడ్ ట్యాంకులు ఉండరాదు. ఈశాన్యంలో ఓవర్ హెడ్ ట్యాంకు ఉండవచ్చు. పడమర, తూర్పు, ఉత్తరము దిశలయందు కూడా మేడపైన ట్యాంకులు ఉండవచ్చు.
13. ఇంటి ఫ్లోరింగ్ లెవల్ కన్నా నూతులు, నీళ్ళకుండీలు ఎత్తు ఉండవచ్చు.
14. ఏ స్థలమునకైనా ఈశాన్యము నుండే వాడుకనీరు బయటకు పోవాలి. ఒక్కోసారి దక్షిణఆగ్నేయము, పడమర వాయువ్యము దిశలనుండి వాడుక నీరు బయటకు పోవచ్చు. ఒక్కనైఋతి నుండి మాత్రమే బయటకు పోరాదు.
15. ఇంటిలో వాడుకనీరు కూడా ప్రతీగదినుండి ఏ దిశనుండైన బయటకు పోవచ్చు.

(మరికొన్ని వచ్చే సంచికలో)